RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం । 4 । మే । 2026

# రహదారికి ఇరువైపులా ప్రమాద సూచికలు లేకపోవడమే ప్రమాదానికి కారణం



**హుస్నాబాద్ మే 3 (తెలంగాణ వాణి ఆర్ సి)**

హుస్నాబాద్ మండలం పందిళ్ళ వంతెన సమీపంలో ఆదివారం కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు హుస్నాబాద్ మండలం శ్రీరాములపల్లి కి చెందిన గంగం శ్రీధర్ రెడ్డి 40, భార్య దివ్యతేజ 32, కుమారుడు నిహార్ రెడ్డి 11, కూతురు శ్రీనిక 6, కలిసి హైదరాబాదు నుండి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పందిల వంతెన వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడిందని, ఈ ప్రమాదంలో నిహార్ రెడ్డికి, దివ్య తేజకు తీవ్ర గాయాలు కాగా మొదట సిద్దిపేట హాస్పిటల్ కు తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు పంపించారు. మిగతా ఇద్దరికీ స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ ప్రమాదానికి జాతీయ రహదారుల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని గ్రామస్తులు ఆరోపించారు. రహదారులకు సరైన ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం తోనే ఈ ఘటన జరిగిందని గ్రామస్తులు అంటున్నారు. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కొడుకులను కన్నా పుణ్యమా కలికాల ప్రభావమా ..?





**తల్లాడ, ఏప్రిల్ 30 (తెలంగాణ వాణి)**

కడుపున పుట్టిన బిడ్డలే మిమ్మల్ని మేం పోషించలేమంటూ కన్నవాళ్ళను ఇబ్బంది పెడుతున్న ఘటన ఆ గ్రామ వాసులతో పాటు మండల ప్రజలను కంటతడి పెట్టిస్తుంది. మండల పరిధిలో కుర్నవల్లి గ్రామానికి చెందిన వృద్ధులు ఇనపనూరి ఎమ్మెల్యేమ్మా (వయసు 68) అదే గ్రామానికి చెందిన పోతురాజు భాగ్యమ్మ (వయసు 72) కన్న బిడ్డలకు భారంగా మారారు. తమ కడుపున పుట్టిన బిడ్డలు ఆస్తి మొత్తం తీసేసుకుని పిడికెడు అన్నం పెట్టేందుకు, తలదాచుకునేందుకు గూడు కల్పించేందుకు అనేక ఇబ్బందులు పెడుతున్నారంటు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడం పాఠకులకు విధితమే. కాగా ఇదే విషయమై స్థానిక పెద్దలు వాళ్ళ పిల్లలతో పలుమార్లు చర్చించిన ఫలితం దక్కలేదు. స్థానిక అధికారులు ఎలా న్యాయం చేస్తారో వేచి చూడాల్సిందేనంటూ కుర్నవల్లి గ్రామస్తులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రుల సంరక్షణ చట్టం బిల్లుకు తెలంగాణ అసెంబ్లీలో ఆమోద ముద్ర వేసి నెల రోజులు కనీసం ఈ బిల్లు ద్వారా అయినా ఆ మాతృమూర్తులకు న్యాయం జరుగుతుందా లేదా అన్నది వేచి చూడాలి... నవమాసాలు మోసి తన ప్రాణాన్ని పణంగా పెట్టి జన్మనిచ్చిన తల్లిని బాధపెట్టిన వాళ్లను సమాజం, ప్రభుత్వం ఎలా బుద్ధి చెబుతుందో మరి... ఎమ్మెల్యేమ్మా & భాగ్యమ్మ అను వృద్ధ అమ్మలకు న్యాయం చేసి కొడుకుల ఆస్తులను, కొలువులను తిరిగి బాధితులకే చెందేలా చేయాలనీ స్థానిక పెద్దలు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం, రైతుల ఆవేదన

## కొనుగోళ్లలో జాప్యంతో రైతులకు భారీ నష్టం

## రైతుల ఆగ్రహం

## బిఆర్ఎస్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ డిమాండ్

**హుస్నాబాద్ మే 03 (తెలంగాణ వాణి ఆర్ సి)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో అకాల వర్షం రైతులను తీవ్రంగా నష్టపరిచిందని,రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ యార్డ్‌లో అరబోసుకున్న సమయంలో ఆదివారం మధ్యాహ్నం అకస్మాత్తుగా కురిసిన వర్షంతో ధాన్యం తడిసి ముద్దయిందని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు తమ పంటను మార్కెట్ యార్డ్‌లోనే నిల్వ చేయాల్సి వస్తుండగా, అకాల వర్షం కారణంగా ధాన్యం నీటిపాలైందని హుస్నాబాద్ పట్టణ 17వ,వార్డు బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ గాదపాక రవీందర్ ఆరోపించారు. వారు మాట్లాడుతూ ఎరువుల కొనుగోలుకు ఆన్లైన్ వ్యవస్థలో ఆలస్యం, అలాగే ధాన్యం విక్రయానికి జిపిఆర్ఎస్ ఆధారిత విధానాలు ఉండటంతో మరింత సమయం తీసుకుంటుందని తెలిపారు. ఈ కారణంగా రైతులు వారి పంటను వెంటనే



అమ్ముకునే అవకాశం లేకుండా పోతుందని పేర్కొన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఒక్కసారిగా వర్షానికి తడవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం, అధికారులు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# మనిషికి ఆరోగ్యమే గొప్ప సంపద జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మే 3( తెలంగాణ వాణి ప్రతినిధి )**

శారీరక మానసిక దృఢత్వం మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ఆరోగ్యం పట్ల ప్రజలలో అవగాహన కల్పించి నిమిత్తం సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో అవంతిక కన్స్ట్రక్షన్స్ ఆరోగ్య హాస్పిటల్స్ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం నుండి ఏర్పాటుచేసిన 2 కే, 5కే, 10కే రన్ లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రజల ఆరోగ్య విషయంపై ఇలాంటి రన్ లు నిర్వహించడం సంతోషమని ఇటువంటి కార్యక్రమాలన్నీ జిల్లాలో మరికొన్ని నిర్వహించాలని కోరారు. ప్రతి మనిషి జీవితంలో శారీరక మానసిక దృఢత్వంని కలిగి ఉండాలని రోజువారీ కార్యక్రమాల్లో దీనిని అలవాటు చేసుకోవాలని రాష్ట్ర జాతీయ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా నల్లగొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మనం ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్వహించుకోగలుగుతాం సమాజంలోని ప్రజలందరూ ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉండడమే ముఖ్య ఉద్దేశమని, అలాంటి భావాలను ప్రజలలో తీసుకొచ్చేందుకు ఇలాంటి రన్లు ఉపయోగపడతాయని అన్నారు. వీటి వల్ల మనం ఏ పని చేసినా విజయం




సాధించేందుకు అవకాశం ఉంటుందని ఆరోగ్యానికి మించిన గొప్ప సంపద మరొకటి లేదని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఆరోగ్య విషయంపై ఇలాంటి రన్ లను నిర్వహించడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ తెలంగాణ మగ్గారి శ్రీనివాసరావు, వాకర్స్ అసోసియేషన్ బండారు ప్రకాష్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ రమేష్, అనిత రాణి, డిఎస్పి శివరామిరెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ వేడుక

## 'సత్యం కోసం కలం ఎప్పుడూ నిలబడాలి' ఉపాధ్యక్షులు టీ.రమణ

**చర్ల (తెలంగాణ వాణి)**

భద్రాద్రి జిల్లా చర్ల మండల కేంద్రంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షులు టీ.రమణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యతను గుర్తుచేసేందుకు, మీడియా హక్కులను కాపాడటానికి, జర్నలిస్టులు ఎదుర్కొనే సవాళ్లను ప్రపంచానికి తెలియజేయడానికి ప్రతి సంవత్సరం మే 3న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుత మీడియా అవసరాన్ని చాటి చెప్పే ఈ రోజు ప్రత్యేక ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు.సమాజంలో పత్రికా స్వేచ్ఛ ఎంతో కీలకమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అపారమని అన్నారు. సత్యాన్ని వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేయాలని, ఒత్తిళ్లకు లొంగకుండా నిజాయితీగా పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ మీడియా మిత్రులు వారధిగా నిలుస్తామని, ప్రజల హక్కులను కాపాడడంలో పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.చర్ల మండలంలో ప్రజలకు హానికరంగా జరిగే




సంఘటనలు స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యుల దృష్టికి వస్తే, అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కమిటీ సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పత్రికా స్వేచ్ఛను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు ఏఎం కుమార్ (మున్నా) (తెలంగాణ వాణి), విష్ణుకుమార్ (రన్ న్యూస్), రాజేష్ (త్రివర్ణభూమి), మహేష్ (నాడు నేడు), అశోక్ (మనసాక్షి గొంతుక), బిందు ప్రతాప్ (నిత్యం నిఘా) లు పాల్గొన్నారు.

# పోచారం ప్రాజెక్టు తనిఖీ చేసిన జి ఆర్ ఎం బి చైర్మన్ ప్రభాకర్ ఝా



**నాగిరెడ్డిపేట మండలం మే 3:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలం లోని పోచారం ప్రాజెక్టును ఆదివారం రోజున గోదావరి నది పరివాహక మండలి (జి ఆర్ ఎం బి) చైర్మన్ ప్రభాకర్ ఝా తనిఖీ చేశారు . నాగిరెడ్డి పేట మండల గ్రామం మరియు మండలంలోని జగ్గయ్య చెరువులో ఉన్న ఒక బ్యాలెన్స్ ట్యాంకును తనిఖీ చేశారు . ఈ సందర్భంగా చైర్మన్ ప్రభాకర్ నా చుట్టుపక్కల గ్రామాల రైతులతో మాట్లాడారు . పోచారం ప్రాజెక్టు కలియతిరిగి సమస్యలపై తనిఖీ చేశారు . ఇట్టి కార్యక్రమంలో జిఆర్ఎంబి ఈఈ లు వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, ఏ ఈ ఈ అక్షయ్ , పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు .

# నకిరేకల్‌లో వడగండ్ల వాన బీభత్సం



**నకిరేకల్ (తెలంగాణ వాణి)**

నకిరేకల్ పరిధిలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురుగాలుల భీభత్సానికి నకిరేకల్ శివాలయం వీధిలోని మణికంఠ ఎంటర్ప్రైజెస్ పైకప్పు రేకులు ఎగిరిపోయి భారీ నష్టం వాటిల్లింది. ఈ ఘటన కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం జరగనప్పటికి ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నకిరేకల్ పోలీస్ వారి సహకారంతో పరిస్థితి చక్కపెట్టారు. ఈదురు గాలుల కారణంగా భారీ నష్టం జరగడంతో షాపు యజమాని దిగ్భ్రాంతికి లోనయ్యారు.

# కస్టమర్ల ముసుగులో వచ్చి కాల్పులకు పాల్పడి ..

## కరీంనగర్‌లో జ్యువెలరీ షాపు సిబ్బందిని బెదిరించి

## బంగారం అపహరణ

## తుపాకులతో చొరబడిన ఐదుగురు

## దుండగులుతీవ్ర గాయాలైన ఉద్యోగులు

## గాలిస్తున్న ప్రత్యేక బృందాలు దోపిడీకి పాల్పడ్డవారి

## ఫొటోలు విడుదల చేసిన పోలీసులు

**కరీంనగర్ (తెలంగాణ వాణి ప్రతినిది)**

కరీంనగర్ నగర నడిబొడ్డున పట్టపగలే సాయుధ దోపిడీ జరగడం తీవ్ర కలకలం రేపింది.ప్రముఖ పీఎంజే () జ్యువెలరీ షోరూమ్‌ను లక్ష్యంగా చేసు కుని దుండగులు కాల్పులకు తెగబడ్డారు.ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు కస్టమర్ల ముసుగు లో షోరూమ్‌లోకి ప్రవేశించా రు.లోపలికి వెళ్లిన వెంటనే ఆయుధాలు బయటకు తీసి సిబ్బందిని బెదిరించారు. అడ్డుకునే ప్రయత్నం చేయడంతో దుండగులు కాల్పులు జరిపారు.ఈ ఘటనలో నలుగురు షోరూమ్ సిబ్బం దికి తీవ్ర గాయాలు కాగా, వారిని సమీప ఆస్పత్రికి తరలించారు.భయాందోళనకు గురైన సిబ్బంది, కస్టమర్లు అక్కడి నుంచి పరుగులు తీశారు.దుండగులు షోరూమ్‌లో ఉన్న భారీ మొత్తంలో బంగారు ఆభరణాలను దోచుకుని పరారయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. దొంగలు పారిపోతూ ఒక బుల్లెట్ మ్యాగజైన్‌ను అక్కడే వదిలి పెట్టగా,పోలీసులు దానిని స్వాధీనం చేసుకున్నా రు.ఇది కేసులో కీలక ఆధారం గా మారే అవకాశం ఉంది.నగరంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు.దుండగులు ఏ వాహనంలో వచ్చారు, ఎటువైపు పారిపోయారనే విషయాలపై విచారణ కొన సాగుతోంది.ఈ ఘటనతో కరీంనగర్ పోలీసులు



హై అలర్ట్ ప్రకటించారు.నగరం నుంచి బయటకు వెళ్లే మార్గాల్లో కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టారు. సరిహ ద్దు జిల్లాల పోలీసులను కూడా అప్రమత్తం చేశారు.పట్టపగలే రద్దీ ప్రాంతంలో ఇలాంటి దోపిడీ జరగడం సంచలనంగా మారింది. దొంగలు అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన వారా లేదా స్థానికులా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.